

పంటకాపులకు భయంకర మృగము[illegible] చేసిన చెరుపు సత్యకీర్తి హరిశ్చంద్రునితో చెప్పుట.

# హరిశ్చంద్ర

భారతీయ ప్రతిష్ఠకు ప్రమాణగాథయిది ఒకటేయన్నను అన వచ్చును. చక్రవర్తులలో అగ్రస్థానము వహించిన సత్యమూర్తి. సత్య ప్రతిష్ఠకై సకలైశ్వర్యములను కోలుపోయి, భార్యా బిడ్డలను కానిసలగానమ్మి చండాల దాస్యమున కొప్పుకొన్న సార్వభౌముడు.

"సత్యస్థైర్యపుంగీర్తి యేనాకుం జేకుటు నేని నేయిడుమలైనం

గోరి............అనుభవింతుగ"

అన్నదృఢ సంకల్పముతో నుండిన శాంతమూర్తి—సుతుని శవ మరణముపై బడి దుఃఖించుచుండ ఏ పాపమెరుగని తన యిల్లాలిని చంప మని ఆజ్ఞకాగా స్వామి యాజ్ఞ నెరవేర్చుటకు వెనుకంజలేయక,

"సత్యమునకయి యీ హరిశ్చంద్రుడు వంశమంతరించెడుగాక" అని సతీకంఠమునరకసిద్ధపడిన మహానుభావుని పవిత్ర చరిత్రము.

## కథా సంగ్రహం

ఇతర పురాణకథలవలనే హరిశ్చంద్ర పురాణమున్ను "కలహ ప్రియుడగు" నారదునితోనే ప్రారంభించుచున్నది. ఇతడు ఇంద్రుని సభకువెళ్లి, "భూలోకములో అచ్ఛిన్నమైన యథార్థముతో నుండుటకు వీలున్నదా"యని యుక్తిగా ప్రశ్నించెను. సభలో ఈవిత్తనము ప్రశంసగా పెరిగి తుదకు విశ్వామిత్రవశిష్టులకు చర్చలోదిగి వారికి పూర్వ ద్వేషాను వాసనవలన ఒకరిని యొకరు తిట్టుకొనడములో ప్రవేశించిరి అటుపైన అఘోర ప్రతిజ్ఞచేసుకొని, వశిష్టుతో సభలోపలికి హరిశ్చంద్ర మహారాజు దృఢచిత్త యథార్థపరుడు కాడని రూపించుటకై, విశ్వామిత్రుడు భూలోకమునకు వెంటనేవచ్చి వేసెను.

తన యాశ్రమము చేరగానే హరిశ్చంద్రునియొక్క న్యాయనీతి ప్రవర్తనలను అందరు మెచ్చుకొనుటనువిని విశ్వామిత్రుని కోపాగ్ని చల్లారి వాని మనస్సు కాస్తమృదుత్వము నొందినది; గాని దేవేంద్ర సభలో వశిష్టుడాడిన పౌరుషవచనములు జ్ఞాపకమునకు రాగానే హరిశ్చంద్రుని వ్రతమును భంగపరచుటకు తగుబాటి వ్యోధములువన్ని అతనిని ఆ ఘోర దుఃఖములకు పాల్పరచుటకు విశ్వామిత్రుడు తీర్మానించెను.

ఇట్టికల్మష చిత్తముతో విశ్వామిత్రుడు వెంటనే తన యాశ్రమము వదలి హరిశ్చంద్రుని కొలువు మంటపమునకేగి తానుచేయు బోవు ఒక గొప్పయాగమునకు తగుబాటి ద్రవ్యము కావలసియున్నదని రాజును అడిగి ద్రవ్యార్జనమును నిశ్చయపరచుకొని, ద్రవ్యముపుచ్చుకొనుటకు తాను మరల వచ్చునటుల చెప్పి అతడు వెళ్లెను.

తన యాశ్రమము చేరుకొని తన తపోమహిమ వలన ఆయోధ్యలో అడవిమృగముల భాధకలుగజేసెను. ఈ కష్టములను తొలగించుటకై వేటాడుటకై హరిశ్చంద్రుడు వెంటనే అడవులకు వెళ్లెను.

ఒక్కరోజెల్ల వేటాడి అలసి హరిశ్చంద్ర సత్యకీర్తులు శ్రమపరిహారమునకై సావధానముగ నుండు సమయమున ఇద్దరుకన్యలు వారిసన్నిధానమునకు వచ్చి భరతశాస్త్రమున వారికిగలనేర్పు చూపుతూ నాట్యము సాగించిరి. వారి నేర్పునకు మెచ్చి హరిశ్చంద్రుడు వారికి తన ముత్యాల హారమును ఇవ్వబోగా విశ్వామిత్ర సృష్టులగు ఆమతంగకన్యలు ఆ బహుమాన మొల్లక రాజును వివాహము చేసుకొనవలెనని కోరిరి. అటుమీదట వారిని శిక్షా బెదురుతో తరిమివేశిరి.

మరుసటిరోజున హరిశ్చంద్రుడు కొలువుతీరియుండగా విశ్వామిత్రుడు తన శిష్యులతోడను నీలియేడ్పుల మతంగ కన్యలను వెంటబెట్టుకొని కావలివారిని అతిక్రమించి బలాత్కారముగ సభలో దూరి రాజు కూర్చుండియుండు సింహాసనమును ఎక్కసాగెను. తన పుత్రికలను దూ



షించినాడనియు అందులకు ప్రతిగా హరిశ్చంద్రుడు వారిని వివాహము చేసుకొనవలెననియు విశ్వామిత్రుడు కోరెను. ఋషీశ్వరుని బెదిరింపులకు భీతిచెందక హరిశ్చంద్రుడు మునిచేసిన వివాహప్రశంసను దృఢచిత్తముతో నిరాకరించుతూ, తాను తన రాజ్యమునైన వదలుకొగలనుగాని వివాహము ఒప్పుకొనజాలనని చెప్పెను. వెంటనే విశ్వామిత్రుడు ఒకగెంటున లేచి రాజ్యమునిమ్మని నిర్భంధపరచెను. అందుపై సభవారును పురజనులును తపస్విపై ఆగ్రహులైరి. వెంటనే వారినెల్ల నోదార్చి సత్యము తప్పుటకన్న రాజ్యమును వదలుటమేలని వారికి భోదపరిచి హరిశ్చంద్రుడు యాధావిధిగ రాజ్యమును వదలెను. ఇటుల వెళ్లుచుండు హరిశ్చంద్రుని విశ్వామిత్రుడు పిలచి తనకు పూర్వము దానముచేసిన ద్రవ్యమిమ్మని రాజును అడిగెను. రాజ్యభ్రష్టుడై నిరాధారుడైనను ద్రవ్యమిచ్చుటకు రాజు ఒకనెల గడువు కోరుకొనెను. ఇందులకై మునీశ్వరునియొక్క శిష్యశ్రేష్టుడగు నక్షత్రేశుని వెంటబెట్టుకొని చంద్రమతి లోహితాస్య సమేతుడై హరిశ్చంద్రుడు అడవులలో ప్రవేశించెను.

ఇట్లు వెళ్లుచుండగా గురువులవారి ఆజ్ఞానుసారముగ దారియంతయు నక్షత్రేశుడు వారిని భాధించుచుండెను. ఇంతయేగాక విశ్వామిత్రుని మహిమవలన అడవులలో అగ్నిపిశాచ భయములును సంభవించెను. రాజ్యహీనుడైనను ధైర్యపౌరుషములు మానక ఈ కష్టములన్నింటికి ఓర్చి తుదకు హరిశ్చంద్రుడు కాశినగరము చేరుకొనెను.

కాశిపట్ణము చేరగానే నక్షత్రేశుడు లెక్కచూసి, నెలగడచిపోచున్నదనియు, తానుండుటకు వీలులేదనియు, వెళ్ళిపోవలననియు హరిశ్చంద్రుని తొందరబెట్టసాగెను. తనకు దారియొకటియు తోచక దీనుడైయుండు పెనిమిటిని జూచి చంద్రమతి తనను అమ్మివేసి ఆ పైకముతో సత్యమును నిలుపుకొమ్మని చెప్పెను.

ఇట్టి వింతను చూచుటకు పోగైన సమ్మూహములో కాలకౌశికుడను బ్రాహ్మడొకడుండెను. ఇతడు భార్యమాటకు అడ్డుఆడలేని వాడు. ఒక కానికి కూరగాయలు కొనుటకువచ్చిన వాడైనను, తనలో భత్యమువలన అలవిగానిద్రవ్యమును ఆర్జించి యున్నవాడు. కాలకౌశికుడు బేరంచేయబోవగా, "ఓ పంచాంగ బ్రాహ్మణా, నీకాల ఈకమాంసు" అని నక్షత్రేసుడు హేళనజేసెను. రోష ఉద్రేక పరుడై కాలకౌశికుడు చంద్రమతిని వారడిగిన ధనిమచ్చి కొనివేశెను. ఆవునుకొనిన వారికి దూడ తప్పనికార్యమగునటుల చంద్రమతి వెంట లోహిదానుడు కూడా తనతో రావలెనని బ్రాహ్మడు పట్టు పట్టెను.

చింతాసాగరమున మునిగియుండు చంద్రమతి బ్రాహ్మణుని వెంట వెళ్లుటకు శెలవుపుచ్చుకొను సమయమున వ్యసనాగ్ని జ్వాలతో మునురుకొనియుండు హరిశ్చంద్రుడు ఏమియు మాట్లాడ లేకపోయెను. మరియు చిన్ననాడు తాను చంద్రమతిని వివాహము చేసుకొన్నది మొదలు అయోధ్యలో అనుభవించిన సుఖంబులెల్ల తన మనస్సునకు వచ్చి అదివరలో ధగధగలాడుచుండు వ్యసన జ్వాలలను ఆజ్యముతో పెంచినట్లాయను. వెంటనే హరిశ్చంద్రుడు 'సత్యమేవజయతి, సత్యమేవజయతి, సత్యమేవజయతి' అనుచు మూర్ఛతో నేలపడి పోయెను.

కఠిన చిత్తుడగు నక్షత్రేశుడును ఈ చక్రవర్తికి సంభవించిన దురవస్తలను చూచి ఓర్వలేకపోయెను. వెంటనే దుష్టచిత్తుడగు విశ్వామిత్రుడు అచ్చటికివచ్చి తన శిష్యుని క్రూరద్రుష్టులతో వీక్షింపగా అతడు మరల కాఠిన్యము వహించి పైకముపుచ్చుకొని వెళ్లుటకు కట్నమును దారికిబత్యమును తనకిమ్మని హరిశ్చంద్రుని ఫీడింపసాగెను.

ఇందునకై హరిచ్చంద్రుడు తనను అమ్ముకొన వలసి వచ్చెను. అక్కడ పోగై యుండు వారిలో ఒకరైనను హరిశ్చంద్రుని పుచ్చుకొవరైరి, గాని స్మశాన నాయకుడగు త్రాగుబోతు, వీరబాహువు,



చక్రవర్తి తనకు సేవకుడగునన్న దురభిమానముతో హరిశ్చంద్రుని ఖరీదుకు కొని తన వెంట పెట్టుకొని వెళ్లెను. నక్షత్రేశుడు హరిశ్చంద్రుని వీరబాహువు వెంట పంపి తాను దరలి పోవునపుడు చక్రవర్తి యొక్క దౌర్భాగ్య దుర్గతి దురవస్థులకు తాను కారణ భూతమైనందుకు చింతాక్రాంతుడై తాను జేసిన పాపములునుండి తన్ను విముక్తిని చేయుటకు గంగాదేవికిని అలవికాదేయని ఘోడుమని యేడువసాగెను.

ఇవి యన్నియు చాలదనినట్లు కష్టములింకను ముందుండెను. చంద్రమతికి ఇంటి పనులలో వ్యవధిలేక పోగా కౌశికునికి దర్భకోను కొని వచ్చుటకై లోహిదాసుని అడవికి పంపెను.

హరిశ్చంద్రుడు స్మశాన కర్తవ్యములన్నియు ఒప్పగించుకొని తన సేవక తడవక చేయుచుండినందున వాని యెజమానుడు వీరబాహువు త్రాగిగుంతులు వేయుచు కాలము గడవు చుండెను.

అచ్చట అడవికి వెళ్లిన లోహిదాస్యుడు తన సాటివారితో ఆటు కొనుచు దర్భకోయుచుండగ ఆచెర్వ్వన పుట్టలోనుండి ఒకనాగుపాము వానిని కరచెను. వెంటనే లోహిదాస్యుడు మరణము నొండెను. వెంటనే తోడిపిల్లలు ఇంటికివెళ్ళ చంద్రమతితో లోహిదాస్యుని మరణమును చెప్పగానే ఆమెకు పిచ్చెత్తి మొరలుబెట్టుచు కఠినచిత్తురాలగు కాలకౌశఖుని అనుమతి చెంది అడవికి వెళ్లెను. అఘోరచీకటిలో క్రిందమీద పడుకొనుచు అడవిలో వెళ్లుచుండగా దారిలో లోహిదాస్యుని శవము కాలికితగిలెను. ఈ శవము మోసుకొని తిన్నగా స్మశానముకడకు వెళ్లెను. నిర్భాగ్యతతోనున్న చంద్రమతికి తన బిడ్డడికి కాష్ట ఖర్చులకైన గతిలేక ఇరుగు పొరుగు శవకాష్టములను గొని పని ముగించసాగెను. ఇట్లుండ హరిశ్చంద్రుడు అచ్చటికి తెంచి తనయజమానుని కట్నమిచ్చిన గాని శవమును గాల్పకూడదని నిర్బంధపెట్టెను. తనకు రాగిరువ్వకైన గతిలేక ఇతర కాష్టములలోనుండి పుల్లలను పుచ్చుకొని తన పనిచేసు

కొనుచున్న విషయమును చంద్రమతి అతి దీనముతో చెప్పి వేడుకొన్నను హరిశ్చంద్రుడు అతి కాఠిన్యముతో తన కట్టమును వదలడాయెను. అటుపైన చంద్రమతి దుఖము భరింపజాలక "నాయన చక్రవర్తి కొమారుడవైనను నీ ఉత్తరక్రియలకు ఓక డబ్బుకూడ లేని దురవస్త కలిగెనా"? యని యేడవసాగెను. ఇది వినగానే హరిశ్చంద్రుని మనస్సు కరిగెనుగాని కార్యవ్యవస్త తప్పనివాడు గనుక చంద్రమతి మెడలోని మాంగల్యమును జూచి ఆమాంగల్యము నిమ్మని యడిగెను. అటుపై చంద్రమతికి దుఃఖము మరింతపెరిగి "అయ్యో నా మాంగల్యము నా భర్తకు వినహా మరియొకరికి కనిపించదు. అని వశిష్టుని వచనమున్నదే యని యేడువసాగెను. ఇది వినగానే హరిశ్చంద్రుడు వీరు తన భార్య బిడ్డలని తెలుసుకొని దుఖము పట్టలేక లోహిదాసునిపైబడి ఏడువసాగెను. గాని కర్తవ్యములో లోటుపడని హరిశ్చంద్రుడు తన పుత్రుని దహనమునికూడచూడక చంద్రమతిని ఊరిలోకివెళ్లి బిచ్చమైన నెత్తుకొని వచ్చి స్మశాన కట్టము సమర్పించ మనెను.

చంద్రమతి కొంతదూరము వెళ్లగానే దారిలో ఒకపిల్లవాని శవమునుజూచి లోహితాస్యుని శవమని శంకించుచుండ అశ్వములపై కొందరుభటులువచ్చి కాశిరాజుపుత్రుని జంపిన రక్కసి ఇదియని ఆమెనుపట్టుకొనిరి. చంద్రమతిపైననేరము అతి సులభముగ రూపణకాగానే వీరబాహువుని పిలవనంపి చంద్రమతిని శిరఖండనముచేయ మని రాజు ఉత్తరవిచ్చెను. వీరబాహువు తన నౌకరియగు హరిశ్చంద్రునికి రాజాజ్ఞను దెలుప హరిశ్చంద్రుడు చంద్రమతిని నరకుటకు సన్నిద్ధుడై యుండెను.

ఇంత కష్టములకైన చలించని హరిశ్చంద్రుని జూచి, చివరకు విశ్వామిత్రుడు తనియత్నమెల్ల నిష్ఫలమాయననియు సత్యమే, గెలిచె ననియు దెలుసుకొనెను. వెంటనే స్మశానమునకు విశ్వామిత్రుడు వా



వచ్చి ఆగుఆగు హరిశ్చంద్ర వశిష్టులు గెలిచెను. నేను బడితిని ఘోర కృత్యమగు చంద్రమతి శిరశ్చేదనమునుండి తొలగుము అని అరచెను. నిజవ్రతవర్తనమునకును కర్తవ్యపరిపూర్తికిని వ్రతము బూనియుండు హరిశ్చంద్రునికి విశ్వామిత్రుని అరుపులు లెక్కకు రావాయెను. అటుపై విశ్వామిత్రుడు దేవతలను ప్రార్థించగా ఈశ్వరుడు ప్రత్యక్షమై లోహితాస్యుని బ్రతికించి స్మశానమును అయోధ్యగమార్చెను. పురజనులందరు సంతోషపూరిత ఉత్సాహముతో రాజును, రాణిని యువరాజును యెదుర్కొని వెళ్లి పండుగ లాచరించిరి.

చివరకు "సత్యమేవ జయతి"

## జీవనపూరి—త్రితాల్

కరుణాగుణా ఆధారసంతతా శ్రితాదీన
లావణ్యా సీమారామ
దేవాది దేవుండవీవే ॥క॥
జనతావిభూనాయక దురితాపహానాదరి
జేరరావే భానునిభా ॥క॥

విశ్వామిత్రుడు :—

ఉ. హిమశైలంబున వాయుభక్షకుండనై ♦ మృత్యుంజయుం గూర్చి ది
వ్యమతిన్ జేసిన మత్తపఃఫలమునం ♦ దర్ధాంశమున్ దారవోసి
మహిన్ వెక్కుమహాయుగంబు లమిత ♦ శ్రీమీఱ నేలించి, స్వ
ర్గమునం దీనుర రాజపీఠమునఁ ద ♦ ద్రాజోత్తమున్ నిల్పుదున్.

నారదుడు:—

## కీరవాణిమిశ్ర—యక్క

సలలిత కరుణానిలయాశరణీయము గాదే ॥స॥
నిరతము నీమృదు పదనీరజములేగ దాదారి
నీలమేఘరూప హరే నిరుపమగుణభయ

శౌరే—భయహరణ । భవతరణా వరద వాసుదేవ ॥ సలలిత

హరిశ్చంద్రుడు :—

నిరతిన్ కష్టములెన్ని వొచ్చిననుగాని, నీ పదాబ్జ
ద్వయీ శరణంబున్ మరినిత్య సూనృత
మనీషా దార్ఢ్యమున్ తాల్మినిన్ హర
గంగాధర, నీలకంఠ శిశువిహారాంశుకోటీర
ఏతరి కన్పింపవు నాకు నీ దాశ్రితవాత్సల్యంబు తార్కాణగా

హరిశ్చంద్రుడు :—

చం. మునివర! లోకమెల్ల ధన ♦ మూలము గాన సనాతనంబు త
జ్జనులు పరార్థసంగ్రహణ ♦ సాధనము ల్పరికించుచుంద్రు; నం
దనుసయిన్ స్వమాతనయి ♦ నన్ సతినై నను గన్నతండ్రినై
నను దుదిం బ్రాణమిత్రు నయి ♦ నన్ ధనమందున నమ్మవచ్చునే?

చంద్రమతి :—

నా ప్రియ మనోరమణా నను నేవు డిటువలె, నీ ॥నా॥
ప్రణయదయాంబుధీ నౌకగాగొనుము
జననము ధన్యతగాగా మదికృతార్థ తగనగా ॥నా॥

హరిశ్చంద్ర :—

## దర్బారికానడ—త్రితాల్

అపరాధము సైపవె ఆర్యమణీ
కృపసేయవె ఆశ్రితవత్సల నా ॥అ॥
భవదీయ దయావనీ కృతుడనై ప్రమో
దిం చేదనే గాదే అభయమీవే ॥అ॥



హరిశ్చంద్రుడు :—

మ. అనయున్ వంశము నిల్పనేకద వివా ♦ హం బట్టి వైవాహిక
స్ఫురణం బిప్పటికెన్నఁడో జరిగె స ♦ త్పుత్రుండు పుట్టెన్ వయః
పరిపాకంబును దప్పుచున్న యది యీ ♦ ప్రాయంబునన్ వర్ణనం
కరపుం బెండిలి యేల చుట్టెదవు నా ♦ కంఠంబునన్ గౌశికా.

హరిశ్చంద్రుడు :—

శా. దేవబ్రాహ్మణమాన్యము ల్విడిచి ♦ భక్తిన్ సప్తపాథోధివే
లావిభ్రాజదఖండభూవలయ మె ♦ ల్లన్ మీకు దానంబుగా
భావంబం దొకశంక లేకొసఁగితిన్ ♦ బ్రహ్మార్పణంబంచు దే
వా! విశ్రాంతిగ నేలుకొమ్మిఁకను నీ ♦ వాచంద్రతారార్కముల్.

హరిశ్చంద్రుడు :—

శా. ఆకల్పాంతము సంతతముం గనని స ♦ త్యస్థైర్యవుంగీర్తియే
నాకుం జేకుఱునేని నేయిడుములై ♦ నం గోరి జన్మాంత మెం
తో కౌతూహలవృత్తిచే ననుభవిం ♦ తున్ జంచలశ్రీసుఖ
ప్రాకట్యం బది యేల ; నిశ్చలయశో ♦ వాల్లభ్యమే లేనిచోన్.

లోహితుడు :—

## భాగేశ్వరి—త్రితాల్

మాతానడువాలేనాహా ॥మాతా॥
పదములెంత పొక్కెనో అడుగైననిక
నేలనిడన్ జాలన్ జనకా యిటుచూడుము ॥మాతా॥

లోహితుడు :—

## పూర్వి

అకటా ఆకలికి నేనో మాతా సైపజాలను
గదేలేదే నీరైనా ॥అకటా॥

చంద్రమతి :...

శా. కట్టా! యెక్కడ లేరె దీనజన ర ♦ క్షాదక్షు లీ దుఃఖపు
న్నట్టేటంబడి యేడ్చు నీనిసువులన్ ♦ గాపాడఁ; బుట్టించువాఁ
డెట్టో పెట్టక మానునా యనెడు ప ♦ క్షైక నిక్షేపంబైనచోఁ
బట్టెండన్నము కాటకంబయి నశిం ♦ పన్ బోలునే మేమిటుల్.

హరిశ్చంద్రుడు:—

మ. అడు గెన్నం డిడనీక నేలపయి న ♦ ట్లల్లారము ద్దారఁగా
నుడిగంపుం జెలిపిండు క్రొంబసిఁడి మే ♦ లుయ్యాలలం దుంచి పో
రుడుగన్ "జోయినవంశమౌక్తికమణీ! ♦ జో లోహితా!" యన్న సం
దడిఁ గన్మూసెడునీకు నెట్లమరె ని ♦ ద్రాసౌఖ్య మీ ఱాలపై.

నక్షత్రకుడు :—

మ. బ్రతు కాసించినవాఁ డెవండు వినఁ డీ ♦ వాక్యంబు, నేపాటి గం
డ్రతనం బున్నను నిట్టిదయ్యములతో ♦ నా నీకుఁ జెల్లాట? పొం
డితనంబున్ గడవెట్టి వేకడలు మ ♦ ట్టే ప్రజ్ఞకై పెన్గులా
డితివా యిందఱిచావు నీవలన నేఁ ♦ డే మూఁడు నిక్కంబుగన్.

నక్షత్రకుడు :—

సీ. వైదికవృత్తి సం ♦ పాదింతు నంటివా
యుడుగవు రాచపో ♦ కడలు నీకు
రాచఱికంపు శౌ ♦ ర్యమునఁ దెత్తువఁటన్న
దెసమాలి యేవంక ♦ దిక్కు లేదు
వణిజు వర్తనముచే ♦ గణియింతు నంటివా
యరచేత గుడ్డిగ ♦ వ్వైన లేదు
వ్యవసాయవృత్తిచే ♦ సవరింతు నంటివా
లేదుభూవసతి గో ♦ ష్పాదమంత



గీ. ఇందు నేదేని వ్యాపార ♦ మందఁదగిన
యంతపున్నెంబు పుట్టిన ♦ నింతధనము
గంటుకట్టుదె యీస్వల్ప ♦ కాలమునను
గడచు నీనాఁటితోడ మా ♦ గడువుదినము.

హరిశ్చంద్రుడు :—

ఉ. అంతటి రాజచంద్రునకు ♦ నాత్మజవై, కకుబంతకాంత వి
శ్రాంత యశోవిశాలుని త్రి ♦ శంకు నృపాలుని యిల్లు సొచ్చి, నా
న్వంతు కులప్రసిద్ధి కొక ♦ వన్నె ఘటించిన గేస్తురాండ్ర మే
ల్బంతిని నిన్ను నొక్కనికి ♦ బానిసగాఁ దెగనమ్మికొందునే?

చంద్రమతి :—

సీ. కదలవే యని విప్రుఁ ♦ డదలించుటకుమున్న
గనులార మీమోము ♦ గాననిండు
పదవేమి యని వటుం ♦ డదలించుటకుమున్నె
మీ నోటి నుడితేనె ♦ లాననిండు
నడువవేమని విప్రుఁ ♦ డడలు వెట్టకమున్నె
పాదము మీ కన్నీరుఁ ♦ దుడువనిండు
సాగవేమని వటు ♦ ల్లాగవచ్చుటకుము
న్నింపుగా మిముఁ గౌఁగి ♦ లింపనిండు
గీ. పరమకరుణాసనాథ! మ ♦ త్ప్రాథనాథ!
కాలగతి మీకు దూరస్థు ♦ రాల నగుచు
వెడలుకన్నీఁట బాదము ♦ ల్గడిగి మీకుఁ
బ్రణతు లిడుచున్న దాన స ♦ ద్గుణనిధాన!

నక్షత్రకుడు :—

సీ. తనమహీరాజ్య మం ♦ తయు గాధిసూతికిన్
దాన మిచ్చినయట్టి ♦ ధర్మరాజు

నిజ యశశ్చంద్రికల్ ♦ నిఖిలదిక్కులయందు
బాఱఁజల్లినయట్టి ♦ సారగుణుఁడు
ముల్లోకములను స ♦ మ్మోదింప భేతాళు
మద మడంచిన విక్ర ♦ మస్థిరుండు
అణుమాత్రమైన బొం ♦ కనుమాట యెఱుఁగని
యసమాననిత్య స ♦ త్యవ్రతుండు
గీ. ఏడుదీవులు నయలీల ♦ నేలినట్టి
సాంద్రకీర్తి హరిశ్చంద్ర ♦ చక్రవర్తి
తానిపుడుగ నమ్ముంగఁ ♦ బడెడు కొనుఁడు
పౌరులార! మహాధనో ♦ దారులార.

## వీరబాహుడు—కామిక్

దండాలండి బాబు దండాలు

దండాలండి మీకు ॥దం॥
దండాలు పెట్టేటిదాసుణ్ణిచూచి
జాలియియ్యరయ్య దొరబాబులారా ॥దం॥
కల్లుపుచ్చుకోని బాబయ్య కాటికెల్తవుండ
కంపుకంపని మీరు కరవ వత్తారేమొ
సొంపుగాను నేను సోలిపోతవుండ ॥దం॥

## లోహితాస్యుడు. పహిడి—త్రితాళ్

ఆటకు బోదమా సఖులారా ॥ఆ॥
వాటముగ జేరి చెండ్లాడుదమా ॥ఆ॥
గారము మీరగ సఖులారా
వాటముగ జేరి చెండ్లాడుదమా ॥ఆ॥



చంద్రమతి :—

కరుణాకర కరుణింపవా ॥క॥
కాంచనాంబరా కాచిబ్రోవవా ॥క॥
మ్రొక్కెదాననేనో దేవదేవమా
దిక్కు నీవేగా దీనరక్షకా ॥క॥
ఘోరదుఃఖములు కోరిచేరనయ్యె
వారిజేక్షణా వారింపవా ॥క॥

## డోంబారినృత్యము—కామిక్

వగలమారి ఓ వొయ్యారి మామా
చిందులేతయు సారాత్రాగుచు
బిరబిరరావోయీ ॥వ॥

లోహితాస్యుడు :—

ననుశిక్షింతువె యింత, నిష్ఠురనితాంత
ఛాత్రరేఖాపటిష్ఠ, నృపాలాస్వయ సార్వభౌముడు
హరిశ్చంద్రాద్రి నాథుండు, తత్తనుజన్ముండను
తల్లిరో విషాదంబున్ గదన్ ద్రొక్కినన్ బోనరన్
బొమ్మనుము ఆటబొమ్మలు మృగంబుల్ మాకు గన్ గొన్నచో

చంద్రమతి :—

మ. “చెడుగా! యేపని చేతగానియెడ నా ♦ చేనౌని ముప్పూటలున్
గడుపుబ్బన్ నిను మేప”సంచుఁ దనువున్ ♦ గాయాలుగాఁగొట్టినన్
బడలే కావ్యథ ప్రాణభీతి“గురుఁ డ ♦ మ్మా చూడవే”యంచు నా
కడ కేతెంచిన పుత్రు కష్టగతి నా ♦ గర్భంబు ఛేదించెడిన్.

చంద్రమతి :—

## జోగి—త్రితాల్

కనుగొనజాలన్ ప్రియసుతునికనే ॥క॥
కనుగొనచానా। ప్రియసుతునిను
నేనికగనగలనా। కాననేమైతివో
యేమోనాపుత్రా ॥క॥
అకటా ఘోరవిషదారము కరువగా
అడవి, యేమనిన్ జీవితోపుత్రా ॥క॥

హరిశ్చంద్రుడు:—

శా. మాయామేయజగంబె నిత్య మని సం ♦ భావించి మోహంబునన్
నాయిల్లాలని, నాకుమారుఁడని, ప్రా ♦ ణంబుండునందాక నెం
తో యల్లాడిన యీశరీర మిపు డిం ♦ దుం గట్టెలన్ గాలుచో
నాయిల్లాలునురాదు పుత్రుఁడును దో ♦ డై రాఁడుతప్పిపగన్.

చంద్రమతి :—

సీ. జలదమా! సుంత మా ♦ ఱ్పలికిని దోనమా
మెఱుఁగవా నీవు లో ♦ హితునిజాడ
పరుగెత్తకుము చక్ర ♦ వాకి! యే కడనైనఁ
గనుఁగొంటివమ్మ నా ♦ కన్నవానిఁ
గాసంత మెఱపించి ♦ మోసగించెదవేల
తోడురావమ్మ వి ♦ ద్యుల్లతాంగి
జలదంపుఁదెరఁబాసి ♦ వెలికిరం డొక్కింత
తారలారా, నాకు ♦ మారుఁ జూప
గీ. కానవా వాని గంగాభ ♦ వాని నుంత
గోలచాలించి వినుము నా ♦ గోడు కొంత



వేగఁ గాన్పింపుమయ్య యో ♦ విశ్వనాథ!
నీ కుమారునిఁ బోలిన ♦ నా కుమారు.

చంద్రమతి:—

పాట—హా తనయా నన్ బాసితివా!
యీవిధీ నీవస్తమింప యేది
దారి నాకిలపై "హాతన"

హరిశ్చంద్రుడు :—

గీ. హృదయమున దుఃఖమింతేనిఁ ♦ బదిలపడదు
మఱితు నన్ను సతీసుతు ♦ ల్మఱపురారు
కంటి కదియేమొ! పలుమాఱు ♦ కానిపించు
నెక్కడో నున్న నాదు లో ♦ హితుఁడు నేఁడు.

హరిశ్చంద్రుడు:—

మ. అకటా! యొక్కని పంచదాసియయి య ♦ ట్లల్లాడు నిల్లాలి పా
ట్లకునై కుందుదునా? సువర్ణమయుడో ♦ లాకేళికింబాసి పొట్టకునై
రోసి తపించు నాకొడుకు జా ♦ డంగాంచి దుఃఖింతునా? యిక
నీనీచవుఁగాటికాపరిని నా ♦ కేనేను శోకింతునా?

హరిశ్చంద్రుడు :—

మ. తళమా పయ్యెదలో నడంగియు సము ♦ ద్యత్కాంతు లీరెండెలన్
మలంబుంపన్ దిశలన్ ద్వదీయగళసీ ♦ మన్ బాలసూర్యప్రభా
కలితంబై వెలుఁగొందుచున్న దది మాం ♦ గల్యంబు కాఁబోలు నే
వెలకైనన్ దెగనమ్మి నీసుతునికై ♦ వెచ్చించినన్ జెల్లదే?

చంద్రమతి:—

మ. చనుబాలిచ్చిన తోడనే నిదురఁబు ♦ చ్చన్ బొత్తులందుంచి య
ల్లన జోకొట్టుచు నొక్కకేలఁ, బెరకే ♦ లన్ డోలికంబట్టియూఁ
చిన నీతల్లియె యిప్పుడీచితిపయిన్ ♦ జేనేతనిన్ జేర్చి, హా! యని
దుఃఖించెదు దిక్కుమాలి, కొడుకా! ♦ యన్యాయ్యమింకేమనన్

హరిశ్చంద్రుడు:—

మ. చతురంభోధి పరీతభూతధరణీ ♦ సామ్రాజ్య సర్వస్వసంతత ధారే
యుడవయ్యు నీవొకనియిం ♦ టంగూటికై బంటవై యతినైచ్యం
బు వహించి దిక్కు సెడియు ♦ న్లైనాడ వేమందునీ బ్రతు కీనా
టికె తెల్లవారెగదవు ♦ రాత్రా యున్నిబన్నాలతోన్.

చంద్రమతి :—

## హిందుస్తానిభైరవి—త్రితాళ్

శ్రీ తజనబంధూకరుణాసింధూ
సేవ్యరూపాహర ॥శ్రీ॥
భువినీదుసేవ దుఃఖహరంబౌ ఈశా
బ్రోవుముఘునాభావా, సేవ్యరూపాహర ॥శ్రీ॥

హరిశ్చంద్రుడు :—


సీ. హృదయమా! సతికి నా ♦ ఋణమెల్ల సరిపోయె
నీకేటియాస యి ♦ నెలఁతపైన
మోహమా! నీకాల ♦ ము గతించె మాచెంత
బ్రతుకు మెందేని ♦ దంపతులపొంత
దుఃఖమా! నీ వున్న ♦ దౌనఁగు తప్పదు మాకుఁ
దొలఁగి పొమ్మింక నా ♦ తలఁపు వీడి
ఖడ్గమా! మానినీ ♦ కంఠరక్తముగూడఁ
జవి చూడఁగలవు ని శ్చలతఁ గొనుము

గీ. సత్యమునకయి యాహరి ♦ శ్చంద్రు వంశ
మంతరించెడుఁగాక శ్రీ ♦ హరునిమీఁద
మనసు గుఱిఁ జేసి హా! చంద్ర ♦ మతి! త్వదీయ
కంఠమర్పింపు నీపతి ♦ ఖడ్గమునకు.


మంగళం మంగళం మంగళం.

సూచన :— ఈ కథా విరచిన మదరాసులో 16, మౌంట్ రోడ్డులోన "స్టార్ కంపెన్సు" వారికై ప్రత్యేకముగ తయారైనదని సర్వహక్కులు వారికే యగును.

The Modern Printers, 98, China Bazaar Road, Madras.



హరిశ్చంద్రుని దర్బారులో పరాభవ మొందిన మతంగ కన్యతో విశ్వామిత్రుడు ప్రవేశము.







The Modern Printers 98, China Bazaar, Madras.